## ఆస్టిన్‌లో తెలుగు వెలుగు



(నెట్‌డెస్క్): అమెరికాలోని ప్రతిష్టాత్మకమైన 5 విశ్వవిద్యాలయాల్లో ఒకటైన ఆస్టిన్ టెక్సాస్ విశ్వవిద్యాలయంలో ఈ ఏడాది సెప్టెంబరు నుంచి తెలుగు భాషా బోధన ప్రారంభమైంది. 'తానా' చొరవ, ఆర్థిక సహకారంతో ప్రారంభమైన ఈ కార్యక్రమానికి తొలి ఏడాది నుంచే మంచి స్పందన లభించింది. టెక్సాస్ లోని పలు నగరాల్లో ఉన్న తెలుగు సమాజాలు ఈ కార్యక్రమానికి పూర్తి సహకారం అందించాయి. ఇప్పటికె తమిళం, మళయాళం లాటి దక్షిణాది భాషల బోధన జరుగుతున్న ఈ విశ్వవిద్యాలయంలో తెలుగు కూడా ఉండి తీరాలన్న పట్టుదలతో 'తానా' చొరవ తీసుకుని నిధుల సేకరణకు నడుం బిగించింది. అల్ప వ్యవధిలోనే తగు నిధులు సేకరించి ఈ సెప్టెంబరు నుంచి తెలుగు బోధనకు శ్రీకారం చుట్టింది. ఈ ఏడాది తొలి సెమిస్టర్‌లో పదహారు మంది విద్యార్థినీ విద్యార్థులు తెలుగుభాషను ఒక కోర్సుగా అభ్యసించటం ప్రారంభించారు. ఇప్పటివరకు హిందీ, ఉర్దూలకు మాత్రమే ఇంతమంది విద్యార్థులుండేవారు. ఈ ఏడాది తెలుగు ఆ స్థాయికి చేరుకుంది.

ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఆసియా అధ్యయన విభాగం నిర్వహించిన ఒక సరె

ీవిలో కూడా విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు. తెలుగు నేర్చుకునే అవకాశం కల్పించినందుకు వారు విశ్వవిద్యాలయ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. మొద టిరోజు పదిమందితో ప్రారంభమైన తెలుగు తరగతి విద్యార్థుల సంఖ్య మూడోరోజుకు పదహారుకు చేరుకుంది. ఇది శుభారంభమని, స్థానిక తెలుగు సమాజాలు మరింత ఉత్సాహం చూపితే ఈ సంఖ్య మరింత పెరుగుతుందని ఆసియా అధ్యయన విభాగం చైర్మన్ ప్రొఫెసర్ జోల్ బ్రెర్టన్ అన్నారు. తగినంతమంది విద్యార్థులుంటే ఏటా వె ేసవిలో 8 వారాల తెలుగు కోర్సును ప్రవేశపెడతామని ఆయన చెప్పారు. శాన్ ఆంటో ేనియోలో ఇటీవల జరిగిన తెలుగు సంఘం సభలో పలువురు వేసవి భాషా కోర్సుల పట్ల ఆసక్తి చూపారని విద్యార్థుల సంఖ్యను బట్టి ఈ విషయం పరిశీలిస్తామని ఆయన చెప్పారు.

ఇక భాష మరచిపోతామేమో అని బెంగపడుతున్న సమయంలో టెక్సాస్‌లో తెలుగు నేర్చుకునే అవకాశం లభించిందని తెలుగు విద్యార్థులు సంతోషిస్తున్నారు. భాషకు, సంస్కృతికి, సాహిత్యానికి దూరంగా ప్రవాసంలో జీవిస్తున్న దశలో మాతృభాషపై, సంస్కృతిపై ఆసక్తి పెరుగుతోందని వారంటున్నారు. ఆస్టిన్ తెలుగు తరగతిలో ే కూర్చున్న ఆ గంటసేపు ఆంధ్రలో ఉన్నట్లు అనుభూతి కలుగుతోంది అట్లూరు అనుపమ అభిప్రాయపడ్డారు.

తెలుగు నేర్చుకోవటం కష్టమనుకున్నానని కాని ఇక్కడ చేరాక ఆ అభిప్రాయం మార్చుకున్నానని ముత్యాల దీపిక అన్నారు.

తెలుగు మాట్లాడాలన్న కోరికతో ఇందులో చేరామని మొదటి వారంలోనే తెలుగులో ే మౌలిక సంభాషణలు చేసే స్థాయికి చేరటం ఆనందాన్నిస్తోందని బ్రైస్ రాబిన్సన్ చెప్పాడు. మరో దక్షిణాసియా భాష నేర్చుకోవాలన్న తపనతో తెలుగు నె ేర్చుకుంటున్నట్లు జానూ చావ్లా చెప్పారు.

ప్రముఖ కవి, విమర్శకుడు డాక్టర్ అఫ్సర్ ఈ కోర్సును బోధిస్తున్నారు.

## దక్షిణ భారతంపై ఆశక్తి

సాధారణంగా ఇండియా అంటే ఉత్తర భారతం మాత్రమే అనుకొనే ధోరణి కొన్ని అమెరికన్ విశ్వవిద్యాలయాల్లో కనిపిస్తుంది. కానీ టెక్సస్ విశ్వవిద్యాలయం దానికి భిన్నం. ఇక్కడ చుట్టుపక్కల నగరాల్లో దక్షిణాది భారత రాష్ట్రాల నుంచి వచ్చిన భారతీయ కుటుంబాలు ఎక్కువగా ఉండడం వల్ల టెక్సస్ క్యాంపస్‌లో దక్షిణాది సందడి కూడా బాగా కనిపిస్తుంది. ఇప్పటికే ఇక్కడ పదేళ్ళ పైబడి తమిళం, మళయాళం కోర్సులు ఉన్నాయి. దక్షిణాది మతం, సంస్కృతి, సాహిత్యం అంశాలను భోదించే కోర్సులూ ఉన్నాయి. వాటికి పెద్ద సంఖ్యలో విద్యార్థులుంటారు. దాంతో పాటు, ఆసియా అధ్యయన శాఖ ఎక్కువగా దక్షిణ భారతంపైన ప్రసంగాలు, చర్చాగోష్టులూ ఏర్పాటు చేస్తుంటుంది. దీంతో, టెక్సస్‌లో దక్షిణాది మేధావులకి ఈ క్యాంపస్ ఒక కేంద్రంగా మారింది.